సొగసునుచిందే వస్త్రాలకు
పొలిమేరేని వస్త్రాలయం
VIMAL
అథరైజ్డు షో రూమ్
విమల్ శిల్క్ హౌస్
కాపువీధి - నెల్లూరు-1
ఫోన్: 5420

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 53 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 17

రామా స్టీల్ ట్రేడర్స్
[హెూల్ సేల్ అండు వ్యాపారులు]
సిమ్లా హెూటల్ వద్ద-నెల్లూరు-3
ఫోన్: 5717, 5108, రెసి: 4214
మావద్ద ఆర్ స్టీల్ రాడ్లు, యాంగ్లర్లు, పట్టాలు మరియు అన్ని రకముల ఇనుప సామానులు హెూల్ సేల్ గా సరసమైన ధరలకు లభించును. వెంటనే సంప్రదించండి.

# చంద్రబాబునాయుణ్ణి తొలగిస్తారా?

ఎన్. చంద్రబాబు నాయుణ్ణి మంత్రిమండలినుంచి తొలగిస్తారా? రాష్ట్ర రాజకీయవర్గాలలో కొన్నాళ్ళుగా ఈ ప్రశ్నపైనే చర్చ జరుగుతూంది. చంద్రబాబునాయుడుకు ఒకదశలో అయనమామ శ్రీ ఎన్. టి. రామారావు తురుపు

హైదరాబాదు లేఖ

ముక్కగా పనిచేశారు. ఆయన వెంకట్రామ్ మంత్రివర్గం లోస్థానం సంపాదించడానికి కారణం రామారావే అని అప్పుడు పలుపురు చెప్పుకున్నారు. ఫిబ్రవరిలో జరిగిన వెంకట్రామ్ మంత్రివర్గ ప్రమాణస్వీకారానికి రామారావు హాజరుకావడం యీ వాదానికి బలంచేకూర్చింది.

అయితే రామారావు ఇప్పుడు అల్లుడికి గుదిబండ అయ్యారు. చంద్రబాబునాయుడి రాజకీయ ప్రత్యర్థులు "రామబాణాన్ని" ఆయనమీదకే తిప్పి ప్రయోగిస్తున్నారు. రామారావు సొంత పార్టీ ఏర్పాటుచేసుకోవడంతో ఇటువంటి పరిస్థితి ఏర్పడింది.

చిత్తూరుజిల్లాలో కొద్దికాలంలోనే చంద్రబాబు రాజకీయంగా పైకివచ్చారు. ఆజిల్లాలో పి సి సి. (ఐ) అధ్యక్షుడు దాసుతోకలిసి ఆయన అమరనాధరెడ్డి వర్గంపై ఆధిక్యత సంపాదించారు. చిత్తూరుజిల్లాపరిషత్ అధ్యక్షత, ఉపాధ్యక్ష పదవులతోపాటు, నాలుగు మునిసిపాలిటీలనుకూడా ఆయనవర్గం గెలుచుకుంది. వెంకట్రామ్ మంత్రివర్గంలో చంద్రబాబు స్థానం సంపాదించడంతోపాటు, దాసుకు పి. సి. సి. (ఐ) అధ్యక్షపదవి రావడం అమరనాథరెడ్డి వర్గానికి పెనం మీదనుంచి పొయ్యిలో పడినట్లయింది.



## పార్లమెంటు భీష్మాచార్యులు

ప్రజలను 'సేవించటయేగాని, సేవలందుట యెరుగని', అలుపెరుగని రాజకీయ కర్మయోగి ఆచార్యరంగాగారి పార్లమెంటరీ జీవితానికి యాభైయ్యేళ్లు పూర్తయ్యాయి. 28 వతేది ఢిల్లీలోజరిగిన స్వర్ణోత్సవసభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి రంగాగార్ని అభినందిస్తూ, 'ఆయన మాకు మిత్రుడు, మార్గదర్శి, తాత్వికుడు' అన్నారు. అమెకేకాదు: ఈ దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికే ఆయన మిత్రుడు, తాత్వికుడు. లోకసభ స్పీకర్ అన్నట్లు ఆయన 'పార్లమెంటు భీష్మాచార్యులు'.

ఎన్నికలసమయంలో ఇటువంటి పరిణామం అమరనాధరెడ్డి వర్గానికి సహజంగానే నచ్చదు.

అందువల్లనే అమరనాధరెడ్డి వర్గం దాపోటంగానే ప్రత్యర్థివర్గంపై కత్తికట్టింది. చంద్రబాబునాయుడు ఆ జిల్లాలో "రాజకీయ బాలచంద్రుడు" కనుక అతనిపైనే ప్రతీకారదృష్టి ఆ వర్గం కేంద్రీకరించింది. చంద్రబాబు నాయుడు ఎప్పటికైనా మామపార్టీలో (తెలుగుదేశం) చేరిపోతాడన్నది ఈ ప్రచారం సారాంశం. ఇది ఢిల్లీకికూడా పాకింది.

అయితే ఇదంతా అమరనాధరెడ్డి చేస్తున్న దుష్ప్రచారమని, ఆయన జిల్లా అంతటా ఇటువంటివదంతులు వ్యాపింప చేశారని, అసలు ఒక దశలో చంద్రబాబును మంత్రివర్గంనుంచి తొలగించడం జరిగిపోయిందనే చిత్తూరులో అనుకున్నారని, అమరనాథరెడ్డిఅంతగా విషప్రచారం చేస్తున్నారని చంద్రబాబు వర్గానికి మంటగాఉంది. జిల్లాలో అమరనాధరెడ్డికి జనంలేరని, సొంత నియోజకవర్గమైన వాయల్పాడులో పర్యటనచేసే స్థితిలో లేడని, అందువల్లనే ఉపముఖ్యమంత్రిని వెంటబెట్టుకొని పర్యటనకు వెళ్లాడని చంద్రబాబువర్గం ఆరోపించింది. కాంగ్రెసుపట్ల తన విధాయితని, విధేయత నిరూపించుకోడానికి చంద్రబాబు ఎన్నోరకాలుగా ప్రయత్నంచేస్తున్నాడు. ముఖ్యమంత్రి ఆయనపై సదభిప్రాయం వుంది అదీకాక, ఇటీవలికాలంలో ఆయన కేంద్రమంత్రి శ్రీ పి శివశంకర్‌కు బాగా సన్నిహితుడు అయ్యాడుకూడా. అమరనాధరెడ్డి శ్రీ పి.వి.కి సన్నిహితుడుకాబట్టి చంద్రబాబునాయుడు శివశంకర్ శిబిరంలో చేరాడు.

ఇక, దాసు ఇటీవల అమరనాథ రెడ్డిపై క్రమశిక్షణాస్త్ర ప్రయోగం చేయగలనని బెదిరించాడు. అమరనాథరెడ్డి తనమీద వ్యతిరేకవ్యాఖ్యలు చేయడం కొనసాగిస్తే, షోకాజ్ నోటీసు ఇస్తానని దాసు తనను కలుసుకున్న కొందరు చిత్తూరుజిల్లా నాయకులకు చెప్పినట్లు తెలిసింది. ఈ వార్త

-తరువ 12 పేజీలో

**తొలగింపుల్లో ఆళ్వార్‌దాసు శ్యామలరావు పి. జనార్ధనరెడ్డి కేశవరావు పేర్లు వినవస్తున్నాయి! ఐతే ముఖ్యమంత్రి అంత ధైర్యం చేస్తాడా?**

మంచిని ఆదరించే సింహపురి ప్రజలకు శుభవార్త

బాంబే, కలకత్తా, బెంగుళూరు, మద్రాసు, హైదరాబాదు మొదలగు ముఖ్యపట్టణములలో ప్రఖ్యాతిగాంచిన

క్వాలిటీ ఐస్‌క్రీమ్

( మద్రాసు )

ఇప్పుడు నెలూరు పట్టణములో 26-4-82 నుండి లభ్యమగుచున్నదని తెలుపుటకు సంతసించుచున్నాము.

మ్యారేజ్, బర్త్‌డే వగైరా పార్టీలకు ముందుగా ఆర్డరు ఇచ్చిన ఎంతకావలసిననూ సప్లయిచేయగలము

పంపిణీదారులు :

ఇందిరా జనరల్ స్టోర్సు
(వాగలోట సమీపం)
ట్రంకురోడ్డు - నెల్లూరు

మీరు ఇంటిలోనే ఐస్‌క్రీం తయారుచేయాలనుకుంటున్నారా? మమ్ము సంప్రదించండి.

M.B., B.S
( Both Media )
( ENTRANCE )
Classes from 8-5-82
సీట్లు పరిమితం, ఒకే బ్యాచ్.
అడ్మిషన్స్ ప్రారంభమయ్యాయి.
పేర్లను నమోదు చేసుకోండి.

B. E
B. Tech
( Both Media )
( ENTRANCE )
Classes from: 28-4-82

ESTD: 1970. PHONE: 4843.

RAJU TUTORIALS
OPP.: FISH MARKET, BIG BAZAAR
NELLORE-524 001.

M. S. RAJU, B. SC., M. A., (LITT.)
CORRESPONDENT.

30-4-1982 దుందుభి వైశాఖ శుద్ధ సప్తమి శుక్రవారం

# అధికార భాషాశైశవం!

సర్కారు వారి ముంగిట తెలుగుభాష ఇంకా దేగాడ్తూనే వుంది. అది లేచి నిలబడే దెప్పుడో, తప్పటడుగులైనా వెయ్యగల్గేదెప్పుడో! అప్పటికి ఎన్నిప్రభుత్వాలు మారాల్నో, ఎంతమంది అధికారభాషా కమీషన ఛేర్మన్లు మారాల్నో!

పదేళ్లయినా అధికారభాషా కమీషన సాధించింది దాదాపు శూన్యమని, అధికారభాషగా తెలుగును అమలుజరపడంలో ఘోరంగా విఫలమయ్యామని, మనం అంటున్నమాటకాదు; సాక్షాత్తుఅధికారభాషాకమీషన ఛేర్మన డాక్టర్ సి. నారాయణ రెడ్డిగారే అంటున్నారు. నిజానికి యింత దారుణంగా విఫలం కావల్సిన విషయంకాదిది. ప్రభుత్వానికి మాటలమీద వున్నశ్రద్ధ, చేతలమీదలేకపోవ డంవల్లనే ఈ ఘోరవైఫల్యం!

తెలుగును అధికారభాష చెయ్యాలన్న సంకల్పమైతే మంచిదేకాని, అది ఎన్నాళ్లయినా శైశవావస్థను దాటలేకపోవడమే అన్యాయం! ప్రభుత్వం చిత్తశుద్ధిగా తలచుకొంటే, దాన్ని అమలుచేయడం తలకుమించిన భారమేమీకాదు; ఇంతగా జాప్యంకావలసిన విషయం అంతకన్నాకాదు. ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతిని అంతమొందించడం అసాధ్యమైతే కావచ్చు; "రెడ్‌టేపిజం" లేకుండా చేయడం దుస్సాధ్యమైతే కావచ్చు. కాని తెలుగు రాయించడం కష్టసాధ్యమా? ప్రభుత్వ కార్యాలయాలలో అన్నివ్యవహారాలు, రాతకోతలు తెలుగులో జరపడమే దుస్సాధ్యమైతే, ఇక ఈ తెలుగుదేశంలో సులభసాధ్యమైంది ఏదీ వుండదు.

అసలు అధికారభాషా చట్టమంటూ ఒకటుందని, దాన్ని ఉల్లంఘించడం శిక్షార్హమైన నేరమని తెలిసిన అధికారులెంతమంది వున్నారు? 1968 లో చేసిన ఈచట్టం, శాసనపరమైన వ్యవహారాలు తప్ప, ఇతర ప్రభుత్వవ్యవహారాలన్నీ తెలుగులోనే జరగాలని నిర్దేశించింది; అట్లా జరపని అధికారులను శిక్షించవచ్చునని శాసించింది. కాని ఆనాటినుంచి ఆచట్టంక్రాగితాల నుంచి కార్యరంగంలోకి రాలేదు. తర్వాత 1974 లో ఈ చట్టం ఎంతవరకు అమలు జరిగిందీ, ఎందుకుజరగనిదీ పరిశీలించడానికి అధికారభాషా కమీషనను నియమించారు. దానికొకఛేర్మన్. ఆయనకు కాబినెట్ మంత్రిహోదా యిచ్చారు. కాని వేసినగొంగళివేసిన చోటనే వుండిపోయింది. ఇప్పుడు డాక్టర్ సి. నారాయణరెడ్డిగారు ఛేర్మన్‌పదవి స్వీకరించిన తర్వాత, ఆయన పనిగట్టుకొని జిల్లాలు పర్యటించి, అధికారభాషగా తెలుగును ఎవరెవరు, ఎంతెంతదాకా అమలుచేస్తున్నదీ పరిశీలిస్తున్నారు; ఎక్కడికక్కడ అధికారుల సమావేశాలు ఏర్పాటుచేసి. చిలకకుచెప్పినట్టు చెప్తున్నారు. నారాయణరెడ్డిగారు రాజకీయవాదికాదుగనుక, తనపదవిని శ్రద్ధతో చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నారు. ఐనా ఆయనకూ నిరాశా నిస్పృహలే ఎదురవుతున్నట్టున్నాయి. అధికార భాషాచట్టం అనేదొకటున్నదన్న స్పృహే అధికారులలో కానరావడంలేదని అయనంటున్నారు. తెలుగుభాషమీద అభిమానం వున్న ఏకొద్దిమంది అధికారులో తప్ప, మరెవ్వరూ దీన్నొక చట్టంగా అమలుజరపడమేలేదన్నారాయన.

తెలుగు టైపురైటర్లు లేకపోవడం ఒక కొరతే! యిప్పుడు నాలుగువందల ఫాసెట్ టైప్ రైటర్లు తెప్పించబోతున్నామని, మరొక మూడేళ్ళలో 1400 టైప్‌రైటర్లు తెప్పించబోతున్నామని అధికారభాషా కమీషన వారుచెప్తున్నారు. ఐనాఅవెక్కడ సరిపోతాయి! చట్టంచేసిన పదిహేను సంవత్సరాలతర్వాత కూడా టైప్‌రైటర్ల కొరతవుందంటే, ఇక ప్రభుత్వం ఎంత శ్రద్ధగావుందోవూహించుకోవచ్చు. ఐతే టైపురైటర్లకొరత ఒక్కటే కారణంకాదు. దాన్ని మించిన అలక్ష్యం, అశ్రద్ధ మనప్రభుత్వ కార్యాలయాల్లో వున్నాయి. అందువల్లనే అధికారభాషగా తెలుగు ఏవరికి పుట్టినబిడ్డరా వెక్కి వెక్కి ఏడ్చేవన్నట్టు తయారైంది!

— —

వెరోనాక్ పెయింట్స్
శ్రీ వెంకట రమణా పెయింట్స్ స్టోర్స్

# సోమశిల పునరావాసులను నెల్లూరుకు తరలిస్తారా?

సోమశిల పునరావాసులకు కూడా నెల్లూరులోనే ఆశ్రయం కల్పించబోతున్నారట. వీళ్ళు మనజిల్లావారుకూడా కాదు. కడపజిల్లా వాసులు; సోమశిల ఆయకట్టు క్రింద ముంపుకు గురయ్యే గ్రామాలలో అధికభాగం కడపజిల్లాలోనే వున్నాయి. వారందరినీ నెల్లూరుకు తీసుకవస్తారని రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. జనార్దనరెడ్డి చెప్పారు.

ఐతే ఇది సరైన ఆలోచన కాదేమో ననిపిస్తుంది. ఇప్పటికే ఇతర జిల్లాలు, రాష్ట్రాలనుంచి, శ్రీలంక బర్మావంటి పొరుగుదేశాలనుంచి తరలివచ్చిన జనసందోహంతో నెల్లూరు పట్టణం కిటకిటలాడిపోతున్నది; క్రిక్కిరిసిపోయింది. జనసంఖ్య ఇబ్బడిముబ్బడి కావడంతో ఇళ్ళదగ్గరనుంచి మంచినీళ్ళవరకు ప్రతి పౌర అవసరానికీ కొరత, కరువు ఏర్పడింది. మురికివాడల బెడద, దోమలబాధ పెచ్చు పెరిగిపోతున్నాయి. ట్రాఫిక్‌రద్దీ అలవికాకుండా పెరిగిపోయింది. రాను రాను టౌనులో పౌర జీవితమే దుర్భరమైపోయేటట్టుంది. ఈ స్థితిలో ఇంకా కొంతమందిని పట్టణానికి దిగుమతిచేయడం టౌన్ అభివృద్ధికి ఏ రకంగానూ శ్రేయస్కరంకాదు. కడపజిల్లా వారికి, వీలైతే ఆ జిల్లాలోనే అన్నివసతులూ, సౌకర్యాలూ వున్నచోట పునరావాసం కల్పించడం మంచిది.

నెల్లూరు - ఈదూరురామసుబ్బారెడ్డి

## జనవాణి

### సహకార బ్యాంకులు అప్పులిచ్చే దండగే

రైతుకు రిణానుబంధం జాస్తి. అప్పులేనిదే పూటగడవని దౌర్భాగ్యపుస్థితిలోకి రైతనేవాడు దిగజారిపోయాడు. అయితే రైతు మేలుకోసమని నెలకొల్పిన సహకార బ్యాంకులు మాత్రం అప్పులిచ్చేదికన్నా రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. ఏ బ్యాంకులోనూ రైతుకు అవసరానికి సకాలంలో అప్పుపుట్టడంలేదు. దరఖాస్తు పూర్తి చేయించడానికి కరిణాలచుట్టూ ప్రదక్షిణలు చేయడంతోనే సగం పుణ్యకాలం గడిచిపోతూంది. అధికారుల అలక్ష్యంవల్ల అవసరం గడిచినాక అప్పు మంజూరవుతున్నది. అది చేతికో పడ్డాలంటే రైతు ఇంకొకరిదగ్గరఅప్పుచేసి, అధికార్లకు ముడుపు చెల్లించాల్సివస్తుంది.

ఈ పరిస్థితుల్లో సహకార బ్యాంకులు ఇస్తున్న అప్పులు రైతుల వ్యవసాయ ఖర్చులకు మారుగా, ఇతరత్రా దుబారా అయిపోతున్నాయి. అవి తిరిగి కట్టలేక రైతు నాశనమైపోతున్నాడు. బ్యాంకులు అప్పులివ్వ దండగే అవుతుంది.

దీనికంతటికీ కారణం సహకార బ్యాంకుల అప్పు మంజూరువిధానం లోపభూయిష్టం కావడమే. పేటికకూడా, వాణిజ్య బ్యాంకులమాదిరి పద్ధతి మార్చితే, రైతులకు సౌకర్యం; సహకార సంస్థల ఆశయమూ కొంతకు కొంతైనా నెరవేర్తుంది.

—మలిరెడ్డి జయరామరెడ్డి
గుండవోలు

ఆశీర్వాదములు

29—4—82 తేది గురువారం ఉదయం 10-30 గంటలకు
నెల్లూరు కామిశెట్టివారి కళ్యాణమండపంలో జరిగిన
అనురాధ - నాగేశ్వరరావు
వివాహ సందర్భమున
ఆ దంపతులను, హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నాము.


ఎస్. చినకొండయ్య
కోట

శుభాశీస్సులు

సెంట్ జోసెఫ్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ - నెల్లూరు
మాజీ ప్రిన్సిపాల్
MISS Josephine A. M.A., M.ED., (BGL)
ఆధ్వర్యంలో
ఇన్ఫెంట్ జీసెస్ పబ్లిక్‌స్కూలునందు స్థానిక విద్యార్థులకు కూడా ప్రవేశం కల్పించడం హర్షదాయకం. వారి నేతృత్వంలో ఈ పబ్లిక్‌స్కూలు సర్వతోముఖంగా అభివృద్ధి చెందగలదని ఆశిస్తూ,

కె. వి. రమణారెడ్డి (బాబు)

Bharat-
GIVES YOU SRI LANKA to-day
THE WORLD tomorrow




BHARAT T. V. — A WORLD AHEAD: BOOK YOUR T. V. TO-DAY

AUTHORISED DEALERS
Prakash Electronics
(NEAR MURALIKRISHNA BHAVAN)
TRUNK ROAD [PHONE : 3592 PP] NELLORE-524 003

# కవిత నర్సింగ్ హోమ్

## నూతన భవన ప్రారంభోత్సవము

**తేది 2-5-82** సమయం: **6-15 సా॥**



**EEG MACHINE**

# EEG LAB

BRAIN WAVES
RECORDING
MACHINE


TO DIAGNOSE DISEASES OF BRAIN

ప్రారంభకులు

## డా॥ బి. రామమూర్తి

M.S. F.R.C.S. (LOND) F.I.C.S. F.A.M.S. F.A.S.C. F.N.A.SC

న్యూరో సర్జన్ - మద్రాసు



మెటర్నిటీ అనెక్స్

ప్రారంభకులు

## డా॥ ఇందిర రామమూర్తి

M.D., M.R.C.O.G. (LOND)

గైనకాలజిస్ట్ - మద్రాసు

అధ్యక్షత : దానవీర రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు

మా నర్సింగ్ హోమ్ నూతన భవన నిర్మాణములో శ్రమించిన సాంకేతిక వర్గానికి-సహకరించిన బంధుమిత్రులకు హృదయపూర్వక నమస్సుమాంజలులర్పిస్తూ, మిమ్ముల నాహ్వానిస్తున్నాము.

*Dr. (Mrs)* ఇందిర & *Dr. C. R.* రెడ్డి

-: సాంకేతిక వర్గం :-

**ఇంజనీర్ : బి. మల్లికార్జున్, నెల్లూరు.**

| | | |
|---|---|---|
| తాపీమేస్త్రి : | కె. వెంకయ్య | నెల్లూరు |
| సెంటరింగ్ : | ఎ. సుబ్బయ్య గౌండర్ | ,, |
| వడ్రంగి మేస్త్రి : | ఎ. అమీర్‌జాని | ,, |
| ఫ్లోరింగ్ : | పి. కన్నయ్య | ,, |
| మొజాయిక్ & టైల్స్ వర్క్: | మునియాండి | ,, |
| గ్రిల్స్ వర్క్ : | మస్తాన్‌వలి | ,, |
| ఎలక్ట్రికల్స్ : | నారాయణరెడ్డి Under the Supervision of Sri K. S. RAJA BATHER E.E.(Rtd.) | |
| Brainwaves recording M/c | RECORDERS & MEDICARE SYSTEMS-MADRAS | |
| పెయింటింగ్ : | కె. రమణయ్య | నెల్లూరు |
| శానిటరీ వర్క్స్ : | యం. ఎల్. సుబ్రహ్మణ్యం | ,, |

Bankers : BANK OF BARODA, NELLORE

# శివారెడ్డి పద్యాలు

**రివైన్యూ మంత్రి**

...కిక నీ శాఖ పెంట్లనాగలుల్లో
...గుడారు గెక్కు ఒరిగెనెట్లు?
...క్రి వావసోంది, లక్ష్మీది కొడలంది
...నా వైరోట్లు తిప్పలోస్త!

...క్సేన్ను పెట్టాలెననిపంది
...ములోకిమ్ము పండుగాల,
మంచిరోజు చూచి మంత్రి రేదురుమల్లి
...ప్రస్త కొట్టు ఖర్చుచేస్త!

నాగారెడ్డి హరిశ్చంద్రారెడ్డి
...సిరావుహాయ్యా తెలుగుదేశంపార్టి
...వ, దీనవచ్చె నూనతేమి
...దేయగని కొట్టి దాదాకరంగుంది
...టుపురమునకిక నాగారెడ్డి!

సంపసం ను ముస్పదేశ్ శర్యంతమ్ము
కాలనికంపిచ్చి కాంగిరెసులో
తప్ప వాస్ను పెల తలకాయదూర్చాలి
వేసవాళ్లా వెత్తపేసు కొనలో!

**మంత్రి భవనం**

...ంగారిలాక అసలైన సిసలైన
కత్తిరేసి పిగ్రాంగ్రెసును
మంత్రి భవనమయ్యె! మామిడదయజెట్టు
పరచియిచ్చె యాజ్ఞ మైకినెట్టు!

పనులు, మార్లు, వేలు పద్యాలుగద్యాలు
రాసిరాసి కాయగాచెదేయి,
పేసకపవి వంత్తి సిమెంటు దయచెయ్యి
ఆంధ్ర ముఖ్యమంత్రి! ఆదరియ్యి!

# చచ్చినవారికి అప్పులు

(3 వ పేజీ కొరవ)

...ఒకటిన్నర కిలోలబంగారు, మూడు ...ల వెండి పుడాలట. ఒక్క గ్రాము ...ా లేదు. దీనివిలువ మూడులక్షలట. ...ప్పుడు ఆ రాజగోపాలరెడ్డి సరారట!

బంగారు, వెండి వ్యవహారంగలి ఇది! ...కిలో పెట్టకుండా, లెక్కలో వ్రాయ ...ా ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారు ...తిగమింగారో? పాపం, ఆ పెంచలు ...కికూడాతెలియదు! ఆ రాజగోపాల ...ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగావున్న మూడే ...లో దేవాలయ ఆదాయం లక్ష ఎనభై ...రూపాయలైతే, రాజగోపాలరెడ్డి అదృశ్యమై, ఆయనస్థానంలో నియమింపబడిన జె. రామచంద్రయ్య వచ్చినతర్వాత మూడునెల్లో ఆదాయం మూడున్నర లక్షలట! దీన్ని బట్టి రాజగోపాలరెడ్డి హయాంలో ఎన్నిలక్షలు దుర్వినియోగమై వుండాల్నో వూహించుకోవచ్చు. ఇవేకాదు; వదాన్యుల విరాళాలతో నిర్మాణమవుతున్న కాటేజిలలెక్క ఒకటుంది. ఇది దేవాలయం లెక్కలలోకిరాదు: ప్రత్యేకం. ఇందులో ఎంత భోంచేసివుంటాడో తెలియదు. 300 బస్తాల సిమెంటు మాత్రం బొక్కాడని వదంతి!

ఇదంతా దేముడు,ధర్మకర్తల సంఘానికి, దేవాలయ కార్యాధికారులకు తెలియకుండానే జరిగిందా? దూరంగా వుండే దేవాలయ కార్యాధికారులకు తెలియదంటే నమ్మవచ్చు: కాని ధర్మకర్తల సంఘం ఏమిచేస్తున్నట్లు? గత ఆగస్టులో ఈ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు దుర్వినియోగం సంగతి తెలిపి ఆ కాపనసభ్యుల్ని అడిగితే ఒక్కమాటలో కొట్టేగాడాయన. "అదంతా వుద్దేశ్యపూర్వకంగా జరుగుతున్న దుష్ప్రచారం" అన్నాడాయన. ఆ ధర్మకర్తల సంఘం ఆయన నియమింపజేసుకున్నదే. ఇప్పుడేమంటారు ఆయన? ఇప్పుడుకూడా దుష్ప్రచారంక్రిందనే త్రోసివేస్తారా? ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు రాజగోపాలరెడ్డి కందుకూరులో కాబోలు వచ్చెంతయున పరిక్రమగలిగిన పురుషుడట. ఇక్కడ ఎవరి అండా లేకుంటే ఇంత సాహసానికి వొడిగట్టగలడనుకోగలమా?

పెంచలుస్వామికి నష్టమేమీ లేదు: ఆయన కష్టపడి సంపాయించిందేమీకాదు; భక్తుల కష్టార్జితం. అటువంటి సొత్తును రాబందులవలె తినడమే ఘోరమైన విషయం!

## కాకుపల్లి పంచాయతీ చిన్న మొత్తం

వాటితో పోలిస్తే ఇది స్వల్పం: చిన్న మొత్తం - రూ9865లట. పంచాయతీలో చిల్లిగవ్వ నిల్వలేకుండా వూడ్చివేయబడిందట.

ఇందుకూరుపేట సమితిలోని గ్రామం ఇది. అధ్యక్షుడు శ్రీ పలుకూరి ఈశ్వరరెడ్డికి చెక్‌డ్రాయింగుపవర్ వుపసంహరించారట. అప్పుడుకాని ఈ కుంభకోణం తెలియలేదు. సైసాలేకుండాపోయిన తర్వాత చెక్కుఅధికారం వుంటేఏమి, వుపసంహరించుకుంటేఏమి?

## కలసివుంటే సుఖం

(3 వ పేజీ కొరవ)

టాలు ఏటువంటివైనా, ఈ రాజ్యాలన్నీ ఆర్థికరంగాన ఒకపద్ధతి ననుసరించుకుని నడిస్తే, వృద్ధికివచ్చిన సంపన్న రాజ్యాలు దాటికి రాకతప్పదు.

ఇందులో సౌదీ అరేబియా, మిగిలిన ఆయిల్ రాజ్యాలతోసహా, ఒక సాయం చేయవచ్చును, తమ డిపాజిట్లను సంపన్న సీమల బ్యాంకులలోనేగాక, మనదేశం సట్టుపట్లవున్న దేశాల బ్యాంకులలోకి ఇస్తే, అందరికీ అవి వుపకరించగలవు.

పాలస్తీనా రాజ్యం నిర్మాణం కావలెనని ప్రాస్పువలెనే మనం పట్టుదలతో వున్నాం. సౌదీ అరేబియా అందుకు పూనుకునివున్నది. అంతేగాక ఎనిమిది సూత్రాల శాంతిపథకాన్ని ప్రవేశపెట్టింది. అందునా, మన సహకారం లభిస్తుంది.

ఒక దేశం మరొక దేశానికి సంబంధించి మతపరంగావుండదు. ముస్లిం, హిందూ, క్రయిస్తవ ప్రభుత్వాలు వుండరాదు. ఎక్కడైనావుంటే, ఉద్భవిస్తే వాటికి తాత్కాలికమైన స్థితేవుంటుంది. అన్నిమతాలు మనవే అనే స్థాయిని మానవసమాజం చేరుకునేరోజు చేరువలో వున్నది. ఆస్తికులు, నాస్తికులు ఇదివరకే సహజీవనం చేస్తున్నారు. మతమేదైనా, అది ఆదరణీయమే. అన్ని మతాలకు సంబంధించినప్రజలు పరస్పరంఆదరించుకుని, దేశాలను - ప్రపంచరాజకీయాలను దిద్దుకోవలసివున్నది పెండలకాదనే దీనిని గ్రహించలేని రాజ్యాలు నిదానంగా గ్రహిస్తవి.

ఏదృష్టితోచూచినా సౌదీ అరేబియాతో మన సంబంధం మెరుగైతే మంచిది. పాకోవారికీ మంచిదే.

# పంచాంగం

**నిర్దుష్టముహూర్తం**

82 మేనెల 5 తేది త్రయోదశి బుధవారం హస్తానక్షత్రం, ఉదయం 6-21 గంటల మొదలు 8-22 గంటల లోగా వృషభలగ్నం. సకల సిద్ధకార్యములు ఆచరించవచ్చును.

**భరణికార్తె**

ఏప్రెల్ 27 తేది మొదలు మేనెల 10 తేది వరకు భరణకార్తె వుండును.

**మేనెల తిథులు**

1 శని అష్టమి ఉ. 8-30 గం. వ.
2 ఆది నవమి ఉ. 6-44 గం. వ.
దశమి తె. 5-05 గం. వ.
3 సోమ ఏకాదశి సా. 4-10 గం. వ.
4 మంగళ ద్వాదశి రా. 3-30 గం. వ.
5 బుధ త్రయోదశి రా. 3-35 గం. వ.
6 గురు చతుర్దశి రా. 3-56 గం. వ.
7 శుక్ర పూర్ణిమ మ. 4-59 గం. వ.
వ్యాసపూర్ణిమ

పురా: మేనెల 2 తేది మహూర్త దినం 6 తేది నృసింహజయంతి.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

# విత్తనాల వడ్లు

| | |
|---|---|
| ఐ. యు. టి. | 2508 |
| ఐ. యు. టి. | 1444 |
| N. L. R. | 13969 |

విత్తనాల వడ్లు మా వద్ద సిద్ధముగా ఉన్నవి. కావలసినవారు సంప్రదించండి.

మందిపాటి గోపాలరెడ్డి
కాకుపల్లి.


1982 మే 2 తేది ఆదివారం సాయంత్రం 6-15 గంటలకు

# కవిత నర్సింగ్ హోమ్ (ఆవరణలో)

క్రొత్తగా ఇ ఇ జి లాబ్ మరియు మెటర్నిటీ అన్నెక్సులను ప్రఖ్యాత న్యూరోసర్జన్ డాక్టర్ బి. రామమూర్తి, డాక్టర్ ఇందిరా రామమూర్తి గారలచే ప్రారంభించబడుతున్న శుభసమయంలో డాక్టర్ సి.ఆర్. రెడ్డి, డాక్టర్ ఇందిర గారలకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

**Recorders & Medicare Systems-Madras**
Supply & Installation of E E G Machine

ఆంధ్ర శానిటరీ స్టోర్స్
పసేదారుపేటరోడ్డు
నెల్లూరు - ఫోన్ 3206

శ్రీ వేంకటేశ్వర హార్డ్‌వేర్ & పెయింట్స్ కో
సంతపేట
నెల్లూరు - ఫోన్ 4768

రాజేష్ ఎలక్ట్రికల్స్
వినాయక హాల్ ఎదురుగా
నెల్లూరు - ఫోన్ 4995

జ్యోతి గ్లాస్ కంపెనీ
వినాయక హాల్ ఎదురుగా
నెల్లూరు - ఫోన్ 4440

ఎల్. వి. రమణారెడ్డి అండ్ కో.
టింబర్ మర్చంట్స్
సంతపేట-నెల్లూరు ఫోన్ : 3170

మాదాల బాలతిమ్మయ్య
ఇనుప వ్యాపారులు
సంతపేట-నెల్లూరు ఫోన్ : 3547

# కామాక్షి స్టీల్స్

హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు (సిమ్లా హోటల్ దగ్గర)
ట్రంకురోడ్డు-నెల్లూరు ఫోన్ : 5575

# 'తెలుగుదేశం'పై పరిశ్రమ మొగ్గు చూపడం లేదా?

ఆంధ్రప్రదేశ్‌కు ఎవరుముఖ్యమంత్రిగా వచ్చినా, పదవీస్వీకారంకాగానే మద్రాసు రావటం, ఫిలింపారిశ్రామికులను కలవటం, హైదరాబాద్‌లో చిత్రపరిశ్రమ స్థాపనపై వారు మెమొరాండాలివ్వటం, ప్రతి ముఖ్యమంత్రివాగ్దానాలుచేయటం పరిపాటయింది.

కొలను బ్రహ్మానందరావు

కాని ఏదీకూడా హైదరాబాద్‌లో పని జరుగలేదు.

ఈసారి భవనం వెంకట్రామ్‌కూడా యథావిధిగా ముఖ్యమంత్రిగా మద్రాసు వచ్చారు. మామూలుప్రకారం నిర్మాతలు సమావేశం, విందులు ఏర్పాటుచేయటం మెమొరాండాలివ్వటం జరిగింది. అయితే ఈసారి ఈముఖ్యమంత్రిరావటంలో ఒక ప్రాముఖ్యతవుంది. ఎన్.టి.రామారావు 'తెలుగుదేశం' పార్టీని స్థాపించిన దృష్ట్యా సినిమాపరిశ్రమనుంచి కాంగ్రెస్(ఐ)పార్టీకి ఎంత సహకారం ఉంటుందో బేరీజు వేసుకోవటంకూడాముఖ్యమంత్రిరాకలోని అంతర్యంగా భావిస్తున్నారు. 'తెలుగుదేశం' పార్టీపైన తెలుగుఫిలింపరిశ్రమ మొగ్గు చూపటంలేదని ముఖ్యమంత్రి అవగాహన చేసుకున్నట్లుగాతోస్తుంది.

ఫిలింపరిశ్రమలోని అన్నివర్గాలవారిని ముఖ్యమంత్రి రెండురోజులన్నా కలిశారు. వారిచ్చిన మెమొరాండాలను స్వీకరించారు. ఫిలింపరిశ్రమ హైదరాబాదులో స్థిరపడేందుకు అవసరమైన చర్యలన్నిటినీ వెంటనే తీసుకుంటామన్నారు. దీనికై ఒక లయజన్ ఆఫీసర్నికూడా వెంటనే నియమిస్తామన్నారు. ఈవిషయంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లుగా, హైదరాబాద్ నుంచి సమాచారశాఖ డైరక్టర్ మాణిక్యాలరావునుకూడా ఫ్లైవేసి పిలిపించటంవల్ల తేలింది.

ఫిలింపరిశ్రమయిచ్చిన సత్కారసభలో ముఖ్యమంత్రి ఒకముఖ్యమైన నిర్ణయాన్ని ప్రకటించారు. జాతీయసమైక్యతను ప్రోత్సహించే చిత్రానికి నర్గీస్‌దత్ ఎవార్డును కేంద్రప్రభుత్వం యిస్తున్నట్లుగానే, రాష్ట్రప్రభుత్వంకూడా జాతీయసమైక్యతను ప్రదర్

—కొరవ 10వ పేజీలో

## ప్రశ్నలు- జవాబులు

డి. జయరాం నెల్లూరు

ప్రేమాభిషేకానికి పాటలు రాసింది దాసరికాదని ఒక పత్రపత్రిక వ్రాసింది, నిజమా?

• రాసినవారికే తెలియాలి!

డి. శ్రీనివాసచౌదరి ఉప్పలూరు

సినిమాపై మక్కువవున్నవారికి దాసరి పరిశ్రమలో ఉపాధికల్పిస్తారట.నిజమేనా? ఆయన చిరునామా?

• పూర్తిగా నిజంకాదు. అలాంటి ఆశలుపెట్టుకొని యిక్కడకు రావద్దు. ఆయన అడ్రసు బజుల్లా రోడ్డు. మద్రాసు-17.

ఎస్. సురేష్‌బాబు నెల్లూరు

రామకృష్ణ ఎక్కువగా పాటలు పాడటంలేదేమి?

• అవకాశాలు అతనికి రావటంలేదు. వస్తే ఎందుకుపాడడు?

ఎస్. వి. సుధారాణి నెల్లూరు

కృష్ణ హైదరాబాదులో స్టూడియో కడుతున్నాడా?

• నిర్మిస్తామంటున్నారు. ఇదివరకు విజయవాడలో నిర్మిస్తానన్నాడుకదా? ఇప్పటికైనా హైదరాబాదులో నిర్మిస్తారో లేదో!

సోమావెంకటసుబ్బయ్యమామిడూరు

'డాక్టరు', 'యాక్టరు' లో క్యారక్టర్లు

—కొరవ 10వ పేజీలో

ప్రశ్నలు

ఈ క్రింది చిరునామాకు పంపండి—

Kolanu Bramhananda Rao
20, Doraiswami Gramani Street,
MADRAS - 600026

# జయప్రద 'భర్త' అరెస్టు

ఇంతకుముందు జయప్రద నా భార్య అని, ఆమెను తనకప్పగించవలసిందని రామకృష్ణగౌడ్ అనే యువకుడు తెనాలి కోర్టులో కేసు వేసిన విషయం మీకు తెలుసు.

ఆ యువకుడ్ని మాంబళం పోలీసులు యిటీవల అరెస్ట్ చేశారు. ఎందుకంటే- ఆయన జయప్రద షూటింగ్‌జరుగుతున్న చోట్లకువెళ్ళి గొడవచేస్తున్నాడని. ఆమె పోలీసులకు రిపోర్ట్ యిచ్చింది. అర్ధరాత్రివేళ అనుమానస్పద పరిస్థితుల్లో ఆ యువకుడు వీధిలో తిరుగుతుండగా మాంబళం పోలీసులు అరెస్ట్‌చేసి, సైదాపేటకోర్టులో హాజరుపర్చగా, మెజిస్ట్రేట్ 15 రోజులు రిమాండ్‌లో ఉంచేట్లుగా ఉత్తర్వుచేశారు.

పోలీసులకుతెనాలికోర్టువారిచ్చినతీర్పు నకళ్ళను రామకృష్ణ చూపగా, నిజంగా అతనికి జయప్రదతో వివాహమైనదా లేదావని విచారించేందుకు మద్రాసుపోలీసులు రామకృష్ణగౌడ్ స్వగ్రామమైన రేపల్లె తాలూకా మెర్లవారిపాలెం బయలు దేరివెళ్ళారు.

ఈ విచారణ ముగిసిన తర్వాతనే అతనిపై చర్యతీసుకోబడుతుంది.

# విప్లవమే లేని విప్లవశంఖం!

ప్రసాద్

ఒకవ్యక్తి తానుపొందిన అనుభూతిని మాటలరూపంలో చెప్తే అది కవిత్వమో, రచనో అవుతుంది. అదే బొమ్మల్లో ప్రదర్శిస్తే చలనచిత్రమౌతుంది. ఈ ప్రక్రియలో, దర్శకుడు తానెంతగాఢమైన అనుభూతి పొందిందీ ప్రేక్షకులకు అనవసరం; తన అనుభూతిలో కొంతైనా ప్రేక్షకులూ అనుభవించేట్లు చేయగల్గినప్పుడే, దర్శకుడి కృషికి సాఫల్యం· సార్థకత.

విప్లవం మార్పు· చిత్రనిర్మాణంతో పరిశ్రమలో పేరొందిన మాదాల రంగారావు నూతనచిత్రం విప్లవశంఖంలో ఈ 'అనుభూతి మార్పిడే' కొరవడింది.

అసలీచిత్రంకోసం ఎన్నుకొన్న కథలోనే సత్తాలేదు. ఒకపేద మధ్యతరగతి కుటుంబ ఆర్థికసమస్యలతోనే, చిత్రం సగభాగం సరిపోయింది. కుటుంబరావు కన్నకూతురు స్వరాజ్యం పెళ్ళికూడా చేయలేని అశక్తుడు. కొంప తాకట్టుపెట్టి ఆమూడుముళ్ళు వేయించినా, కట్నంరాక తీర్చలేని అసమర్థత ఆమెకాపురాన్ని విఘటనా కూల్చివేస్తుంది. విసిగిపోయిన స్వరాజ్యం పతిని, పాతివ్రత్యాన్ని వదిలేస్తే, కుటుంబరావు పిచ్చివాడైపోతాడు. కథలో ఇదొక భాగం.

రెండోభాగం-విప్లవ భావాలుకల యువకళాకారుడు రంగా (మాదాల రంగారావు) చుట్టూ పరిభ్రమిస్తుంది. సంఘానికి చెదపురుగులైన వ్యక్తులనుంచి, సాంఘిక దుష్కృతలనుంచి సామాన్యులను కాపాడడం అట్టడుగుప్రజల్లో చైతన్యం తీసుకురావడం రంగా లక్ష్యం.

లక్ష్యంవరకు బాగానేవుంది కాని, ఆ లక్ష్యసాధనకు చూపినమార్గంమాత్రం ఎబ్బెట్టుగా, వెగటుగావుంది. ప్రతీకిమాటికి వీధినబడి "ఝుఝుణక ఝుఝుణక" అంటూ కుప్పిగంతులేస్తే విప్లవం వస్తుందా? సీరియస్‌గా నటవాల్సిన నన్ని చేశాలలోకూడా ఈ విందులవల్ల కథతేలిపోయింది. ప్రజానాట్యమండలి పేరుతో రంగా ప్రదర్శించిన వీధిభాగోతాలు అసందర్భంగానేకాక, అసహ్యంగాకూడా వున్నాయి. ఏతెలుగు సినిమా డ్యూయెట్‌కు తీసిపోనట్టు స్టెప్స్ వేస్తూ, ఎగరడం విప్లవగీతాగానం అనిపించుకుంటుందా?

ఈ వీధిభాగవతాల బదులు, కుప్పిగంతుల బదులు కథలోనే పటిష్టమైన పాత్రలను, పటుత్వంకల్గిన సంఘటనలను,సన్నివేశాలను సృష్టించి, తన భావాలను వాటిద్వారా వ్యక్తీకరించివుంటే చిత్రానికి సమగ్రతకల్గేది.

—కొరవ 10వ పేజీలో





The New

It's 100% safe

Prestige

The pressure cooker with a unique Gasket Release System.

A TTK Product

న్యూ మోడల్

ప్రెస్టీజ్

ప్రెషర్ కుక్కర్లు

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి, నెల్లూరు

భారత్ వాక్-శ్రవణ చికిత్సాలయం

కొత్త వంతెన సెంటర్, సూర్యారావుపేట, విజయవాడ-2.

చెముడు, మూగ, నత్తి, బొంగురు గొంతు, మాటలలో దోషములు మొదలగు వాటికి చికిత్స చేయబడును. మూగపిల్లలకు మాటలు నేర్పబడును. హాస్టల్ వసతి కలదు.

గుంటూరు అరండల్‌పేట 1వ లైనులో మా బ్రాంచి ఉన్నది

రెస్టారెంట్ లీజుకు యివ్వబడును

నెల్లూరు ఆర్. టి. సి. బస్టాండు సమీపంలో అధునాతనంగా నిర్మించబడిన స్టారు హోటల్ నందు అన్నివసతులు గల్గిన రెస్టారెంట్ విభాగం పూర్తి ఫర్నిచరుతో లీజుకు యివ్వబడును.

వివరములకు అదే బిల్డింగులో

యం. సుందరరావుగారిని సంప్రదించండి.

ఫోన్ : 5319.

(శ్రీరాజ పెయింట్స్ ప్రక్కన)

శ్రీ కస్తూరిదేవి

ఎలిమెంటరీ స్కూలు

(ఇంగ్లీషు మీడియం)

దర్గామిట్ట, నెల్లూరు-3.

మీ పిల్లలకు

నవీన పద్ధతిలో ప్రత్యేక శిక్షణ

ఒకటి నుండి మూడవ తరగతి వరకు

అడ్మిషన్లు ఏప్రిల్ 25 నుండి జరుగును

కొద్దిసీట్లు మాత్రమే

వివరములకు సెక్రటరీగారిని సంప్రదించండి

సెక్రటరీ

కస్తూరిదేవి విద్యాలయ కమిటి

SHOW ROOM

MODERN STORES

NELLORE

Raymonds Suitings

# మంత్రుల తొలగింపు (మొదటిపేజీ తరువాయి)

కలిసిన సమయంలో అమరనాథరెడ్డి నేరాళ సమావేశంలో రామమ వి. సి. సి (ఐ) అధ్యక్షుయిగా రాము గారవిప్రాయని ప్రక టించారు.

చంద్రబాబునాయుడుతోపాటు పి.హెచ్. శ్యామలరావు, ఎస్. అగ్నారిదాసు, పి. జనార్దనరెడ్డి, కె. కేశవరావు పేర్లను తొలగింపబడుతున్న మంత్రుల జాబితాలో చేర్చున్నారు. కాని వీరిని తొలగించడం వెంకట్రామ్‌కు అంత తేలికైనపనికాదని రాజకీయవర్గంవారు భావిస్తున్నారు. కేశవ రావు మరుకైనవాడు, పదవిలో కాకపోతే అతనికి పగ్గాలువేయడంకష్టం. అంతేకాక ఆయన శివశంకర్‌కు సన్నిహితుడు.

శ్రీ ఎన్. జి. రంగా కుమారుడైన శ్రీ గొగినేని నాగేశ్వరరావును ఒకదశలో శివశంకర్ మఖ్యమంత్రి సన్నిహితులలో చేర్చారు. అయితే శ్రీ రంగా పెద్దరి కన్నీ ఆయన కాదనగలడా అన్న సందేహం పడుపునకి వుంది. పి. జనార్దన రెడ్డి మాజీ ముఖ్యమంత్రి టి అంజయ్యకు శిష్యుడు. అంజయ్యకు శపరిస్యాడికి స్వాగతవెతికే, ఆనాడు పొమ్మే రాజెన్తాడన్న భయం ముఖ్యమంత్రికి వుంది. అదీకాక, రాజ ధానిలో శ్రీ జనార్దనరెడ్డికి ఎంతోకొంత పలుకుబడివుంది అగ్నారుదాసును తీసి వేసి. శ్రీ మంగిక వెంకటరెడ్డిని వేసుకోవాలని ముఖ్యమంత్రి తాపత్రయం. ఐను గురూ ఒకేకులానికి. వర్గానికి చెందుతారు. జక శ్యామలరావు మంత్రివర్గంలో స్థానం కల్పించడాన్ని జిల్లాపరిషత్ ఛైర్మన్ జి. శ్రీరాములునాయుడు తీవ్రంగా వ్యతిరే కిస్తున్నారు. ఆయన తెలుగుదేశంలోకి వెళ్ళిపోతానంటున్నారు. వరంతుడు పుంత దంతో ముఖ్యమంత్రికి సంకటస్థితి ఏర్ప డింది. శ్యామలరావును ముఖ్యమంత్రి స్వయంగా ఎంపిచేశారు. ఇటువంటి సమస్యలతోడు వెంకట్రామ్‌కు అనలు మంత్రులను తొలగించే ధైర్యం, వోరవ వున్నాయా అనే అనుమానం పలువురికి వుంది.

—

## నెల్లూరు ముచ్చట్లు
(2 వ పేజీ తరువాయి)

హెరాంకు దేశప్రసిద్ధ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ బి. రామమూర్తి 2 తేది పాయంత్రం ప్రారంభోత్సవం చెరుపుకారు. తర్వాత సా. 6-30 లకు మెడికల్ అసోసి యేషనులోను. 6-30 కి రాలేయిస్లు లయిన్సు సభ్యుల సమావేశంలోను ప్రసంగ చిస్తారు; రాత్రికి మద్రాసుకు వెళ్లిపోతారు.

### ఎం. డి. ని వెయ్యరా?

చెరకు ఫ్యాక్టరీకి నవంబరునుండి మేనే జింగ్ డైరెక్టరే లేరు. ఎం. డి. లేని ఫ్యాక్టరీ రాష్ట్రంలో ఇది ఒక్కటే అంటే నెల్లూరుకు ఎంత ఘనతో చూడండి! ఈ సంవత్సరం సాగుని పీర్ణంచెట్టించుకావాలి. దానికి తగినకృషి లేదు. వెంటనే ఎం.డి ని నియమించకుంటే తీరనినష్టం కల్గుతుంది.

### తల్లీబిడ్డ దుర్మరణం

కావలిలో 26 తేది సుజాత (25) అనే గిరిజన యువతి రైలుక్రింద పడి చని పోయింది. చంకలో రెండేళ్ల బిడ్డతో రైల్వే లైను దాటబోయిందట; ఇంతలో విజయ వాడ-తిరుపతి పాసింజర్ వచ్చి ఇద్దర్నీ గుద్దేసింది. పాపం, కన్నబిడ్డను ఒడిలో పెట్టుకొని తల్లి, కన్నతల్లి ఒడిలోనే బిడ్డ కన్నుమూశారు!

### మరణాలు

శ్రీ మేనకూరుగోపాలకృష్ణారెడ్డి అల్లుడు అనపర్తి ప్రభాకరరెడ్డి (అల్లూరు) 27 తేది మరణించాడు. 31 ఏళ్ల చిన్నవాయిదం. భార్య, ముక్కుపచ్చలారని కుమారుడు వున్నారు.

గోపాలకృష్ణారెడ్డికి టైం బాగలేదు: లేకుంటే ఇటువంటి విషాదాలేమిటి? ఆయ నకు మా సానుభూతి.

° ° °

వెంకటగిరి విశ్వోదయా కాలేజి లెక్చరర్ శ్రీ బి. వి. రామవర్మ (46) 26 తేది గుండెజబ్బుతో హఠాత్తుగా మరణించారు. రామవర్మ లెక్చరర్‌గానే కాక, వ్యక్తిగాకూడా మంచివాడని పేరు తెచ్చుకున్నాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు.

### నెల్లూరు బజారు

| | |
|---|---|
| మొలగొలుకు పుట్టి | రూ 1160-00 |
| ఐ. ఆర్. 20 | 1070-00 నుండి 1100-00 |
| వేరుశనగకాయలు 10 కేజి | 35-00 |

(పుట్టి: రూ 1160-00 లు)

—


### ఇల్లు బాడుగకు

నెల్లూరు ట్రంకురోడ్డు, ఎ. సి. బొమ్మ వద్ద ఆరు రూములుకల్గి అన్నివసతులతో వున్న మిద్దెయిల్లు (కాపురముండుటకు మాత్రం) బాడుగకు యివ్వబడును.

వివరములకు:

వి. అశోక్ అడ్వకేటు
ఆర్. ఆర్. స్ట్రీట్, ఎ. సి. బొమ్మవద్ద
నెల్లూరు.



### అభినందనలు



లా పరీక్షలలో ప్రథమునిగా ఉత్తీర్ణుడై, శ్రీ వి. వి. రమణారెడ్డి తన తల్లి సుబ్బమ్మ గారి పేర ఏర్పాటుచేసిన స్వర్ణపతకాన్ని పొందిన వి. ఆర్. కాలేజీ విద్యార్థి

**శ్రీ వై. వెంకటశేషయ్య**

గారికి మా హృదయపూర్వక అభి నందనలు తెలియజేస్తున్నాము.

డి. రామచంద్రరావు
B.Sc., M.D.H (B.L.)
Secretary, AVOPA, NELLORE



### మైగా లేబర్సుకు
### ఫస్ట్ ఎయిడ్ క్లాసులు

చేరదలచినవారు 2 పాస్‌పోర్టుసైజు ఫోటోలు తీసుకొని రావలెయును. బాచ్‌కు కనీసం 10 మంది వుండవలయును. నెలకు ఒకసారి పరీక్షజరుగుతుంది. ఈ గొప్ప అవకాశమును ఉపయోగించు కొనవలెనని మనవి. వివరములకు-ప్రభుత్వాసుపత్రివద్ద

డా॥ ఎం. ఎస్. మణి,
192 - రైల్వేఫీడర్సు రోడ్డు, నెల్లూరు.



Neatness
AND
Promptness
IN
Printing

Contact:
K. R. Printers
DANDUVARI ST.
OPP. TOWN HALL
NELLORE



### తెలుగుదేశం

కాబ గుర్తింపునకు దరఖాస్తుఫారములుగా వున్నవి. కావలసినవారు జ్యోతి ప్రింటర్సు కలెక్టరాఫీసు ఎదురుగా, నెల్లూరు.



టైలరింగ్‌లో నిపుణతకు
అన్నిరకముల
రెడిమేడ్ దుస్తులకు

**భరణీస్**

16/44 మేడమీద
ట్రంకురోడ్డు - నెల్లూరు

వరా: ఎండాకాలమునకు ఖద్దరు షర్టులు, ప్లాకులు, లాల్చీలు లభ్యమగున్నవి.





Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-1. (A. P.) India